కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

జానంపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మూసాపేట, అక్టోబర్ 25: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కోరారు. మండలంలోని జానంపేటలో పోల్కంపల్లి సింగిల్‌విండో కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కొమిరెడ్డిపల్లిలో కూడా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవొద్దని, ప్రభుత్వం మద్దతు ధర తోపాటు రూ.500 బోనస్ కూడా చెల్లిస్తుంది చెప్పారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏవరైనా రైతులను మోసం చేసినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శెట్టి శేఖర్, శ్రీహరి, జగ్గన్న, మాజీ ఎంపీపీ కృష్ణయ్య, నాయకులు ప్రతాప్‌రెడ్డి, కృష్ణయ్య, రాజేందర్ రెడ్డి, వెంకటేశ్, రాములు, చెన్నమ్మ, సంతోషి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

జడ్చర్ల, అక్టోబర్ 25: మండలంలోని ఆయా గ్రామాల్లో జీపీ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కొనసాగుతున్నది. అందులో భాగంగా శుక్రవారం మండలంలోని పోలేపల్లి, మాచారంలో జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా జీపీలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులతోపాటు ప్లాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ.. గతంలో కొనుగోలు చేసిన ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసిన వారందరూ సంబంధిత కార్యదర్శితో ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయించి మీ ప్లాట్ డాక్యుమెంట్లు, ఈసీ అప్లోడ్ చేయించాలని సూచించారు. సీఈవో వెంట ఎంపీడీవో విజయకుమార్ ఉన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాపాయస్థితి నుంచి కాపాడాలి

● నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్
● ఢిల్లీ వైద్యనిపుణుల బృందంతో సీపీఆర్‌పై శిక్షణ

నారాయణపేట టౌన్, అక్టోబర్ 25 : సీపీఆర్ ద్వారా గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణా కేంద్రంలో లైఫ్ సేవర్ అసోసియేషన్ ఢిల్లీ వైద్య నిపుణుల బృందంచే సీపీఆర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. ఒక వ్యక్తి గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోని స్థితిలో ఉన్నప్పుడు వెంటనే ఆ చర్యల పునరుద్ధరణకు అత్యవసర ప్రక్రియే సీపీఆర్ అని తెలిపారు. గుండె కొట్టుకోవడం ఆగినప్పుడు చేసే అత్యవసర ప్రాణాలను రక్షించే విధానం ఇదని, తక్షణ హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడొచ్చన్నారు. ఢిల్లీ వైద్యబృందం రాకేష్, అనిల్ మిశ్రా, నీరా గుప్తా, సునీల్‌లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీపీఆర్ చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్, సూపరింటెండెంట్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం హెలిప్యాడ్ స్థలం పరిశీలన

మద్దూర్(కొత్తపల్లి), అక్టోబర్ 25 : మద్దూర్‌లో నేడు సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో నిడ్జింత వెళ్లే మార్గంలో ఏర్పాటు చేస్తున్న సీఎం హెలిప్యాడ్ స్థలాన్ని శుక్రవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేశ్‌గౌతమ్ పరిశీలించారు. మద్దూర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కల్లపు సతీశ్ ఇటీవలే మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు నేడు సీఎం వస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కలెక్టర్, ఎస్పీ మద్దూర్‌కు చేరుకొని సీఎం హెలిప్యాడ్ స్థలాన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, అదనపు ఎస్పీ రియా జాఉల్ హక్‌తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎస్పీయోగేశ్ గౌతమ్

సీపీఆర్ విధానంపై శిక్షణ ఇస్తున్న ఢిల్లీ వైద్యనిపుణులు

ఆర్టీసీ కొత్త కాంప్లెక్స్‌కు ఈ టెండర్ల ఆహ్వానం

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 25: జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్‌లో కొత్తగా నిర్మించి దుకాణాలకు ఈ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ సుజాత శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, జడ్చర్ల, నవాబ్‌పేట్, కోయిల్‌కొండ, మహ్మదాబాద్ బస్టాండ్‌లో దుకాణాలు, మ్యానువల్, ఓపెన్ స్పేస్ స్టాళ్లకు ఈ టెండర్ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నారాయణపేట, అక్టోబర్ 25 : ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరహరి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి తాసీల్దార్ అమరేందర్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌వెంటనే విడుదల చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్‌కుమార్, భానుప్రకాశ్ పాల్గొన్నారు.

ప్రతివిద్యార్థి హాజరుకావాలి

మక్తల్, అక్టోబర్ 25: ప్రభుత్వ పాఠశాలకు ప్రతివిద్యార్థి క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంఈవో అనిల్‌గౌడ్ సూచించారు. శుక్రవారం మక్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఏ1 పరీక్షలను ఎంఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మక్తల్‌లోని తిర్లాపురం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయానికంటే పదిని మిషాల ముందే చేరుకోవాలని సూచించారు.

'ఉపాధి' పనులను వేగవంతం చేయండి

● జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, అక్టోబర్ 25: నియోజకవర్గం లో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని, ప్రతిగ్రామంలో ప్రజలకు పనులు కల్పించాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, ఉపాధి హామీ ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉపాధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకంలో నిధులకు పరిమితి ఉండదని, ఎంతవాడుకుంటే అంతస్థాయిలో నిధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గానికి వీలైనంత ఎక్కువ నిధులు వచ్చేలా బడ్జెట్‌ను రూపొందించాలని అధికారులకు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 57వేల జాబ్‌కార్డులు ఉండగా 93వేల మంది కూలీలు ఉన్నారన్నారు. గత ఆర్థిక సంవత్సరం నియోజకవర్గ పరిధిలోని 6మండలాల్లో రూ.43కోట్ల మేరకు ఉపాధి పనులు జరుగగా ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు రూ.32కోట్ల పనులు పూర్తయినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఉన్న 40శాతం మెటీరియల్ కాంపోనెంట్‌ను ఉపయోగించుకొని నిర్మాణాత్మకమైన పనులు కూడా చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ నిధులతో ఎక్కువగా తండా జీపీల్లో పంచాయతీ భవనాలను నిర్మించాలని, అవసరమైన చోట సీసీ రోడ్లు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. దాంతోపాటు అవసరమైన వద్ద మట్టి రోడ్లు నిర్మించాలన్నారు. వేసవిలో ఎక్కువ మంది కూలీలు పనులు చేసుకునేలా వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు.

అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

పేటలో పర్యటించిన అధికారులు

అధికారులకు వివరిస్తున్న కమిషనర్ సునీత

నారాయణపేట, అక్టోబర్ 25 : ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని పలు మున్సిపాలిటీలకు చెందిన అధికారులు శుక్రవారం జిల్లా కేంద్రంలో పర్యటించి పేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న పలు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎస్‌టీపీ, సెగ్రిగేషన్ ప్లాంట్, పైరాలిసిస్ ప్లాంట్, ఎనిమిల్ బర్త్ కంట్రోల్ సెంటర్, బయోమైనింగ్ సెంటర్లను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మహబూబ్‌నగర్, జడ్చర్ల, భూత్పూర్, గద్వాల, అలంపూర్, మక్తల్, కోస్గి మున్సిపాలిటీలకు చెందిన కమిషనర్లు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

నేడు ఎన్‌జీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, అక్టోబర్ 25: మహబూబ్‌నగర్ ఎన్‌జీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ 2024-25 జిల్లా సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 26న నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనర్సింహులు, ఎల్లప్ప గౌడ్ శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 10:30గంటలకు జిల్లాకేంద్రంలోని పద్మావతీకాలనీలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న సొసైటీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడి అధ్యక్షతన సొసైటీ నిర్వహణ, నివేదికలు, గత సమావేశంలో చర్చించిన అంశాలు, పరిష్కారాలు, భూ ధరల పెంపు, కోర్టు కేసులు, ఆర్థిక లావాదేవీలు, డీఫాల్టర్స్, రుణాలకు సంబంధించిన అంశాలు, నూతన భవన నిర్మాణంపై సమీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

మక్తల్ అభివృద్ధి చిట్టెం కుటుంబంతోనే సాధ్యం

● మాజీ ఎమ్మెల్యే చిట్టెంపై ఆరోపణలు విడ్డూరం
● బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చిన్న హనుమంతు

మక్తల్, అక్టోబర్ 25: మక్తల్ నియోజకవర్గం చిట్టెం కుటుంబం తోనే అభివృద్ధి చెందిన విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని నూతనంగా ఎన్నికైన సాధించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చిన్నహనుమంతు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాజీ ఎమ్మెల్యే చిట్టెం నివాసంలో విలేకరులతో మాట్లాడారు. మక్తల్‌లో 18ఏండ్లు అధికారంలో ఉండి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అనడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. మక్తల్ నియోజకవర్గం చిట్టెం కుటుంబం నుంచి అన్నివిధాలుగా అభివృద్ధి చెందిందని.. అలాంటి నాయకుడిపై ఎమ్మెల్యే శ్రీహరి ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం పరిపాలనలో విఫలమై ఏం చేయాలో తెలియక మాజీ ఎమ్మెల్యేను నిందిస్తున్నారని విమర్శించారు. నిరంతరం నియోజకవర్గంలోనే ఉండి మక్తల్ అభివృద్ధికి పాటుపడ్డ వ్యక్తిగా చిట్టెంకు పేరు ఉందన్నారు. నిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని లేనిపక్షంలో మాజీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే బీఆర్ఎస్ తరపున తీవ్రమైన చర్యలు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు రాములు, మొగులప్ప, నాయకులు శంకర్, అన్వర్ హుస్సేన్, నర్సింహారెడ్డి, మన్నాన్, శివారెడ్డి, ఈశ్వర్ యాదవ్, అశోక్‌గౌడ్‌తోపాటు ఉన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకోవడానికే కల్యాణలక్ష్మి

● మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మరికల్, అక్టోబర్ 25 : ఆడ బిడ్డలకు ఆదుకొని వారికి ఆర్థికంగా కష్టాలు రాకుడదనే ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం నుంచి రూ.లక్ష ఇస్తున్నామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మండలంలోని జిన్నారం రైతు వేదికలో 20 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం చిరుకానుకగా రూ.లక్ష ఇచ్చి వారికి తోడుగా ఉంటుందన్నారు.

చెక్కుల కోసం నిరీక్షణ..

శుక్రవారం ఉదయంనుంచి మహిళలు కల్యాణలక్ష్మి చెక్కులకోసం నిరీక్షించారు. రాత్రి 7 గంటలకు ఎమ్మెల్యే రావడంతో ఉపిరి పీల్చుకొని చెక్కులు తీసుకున్నారు. మహబుబ్‌నగర్‌లో మంత్రి పర్యటనలో ఉండడంతో దీంతో ఆలస్యమైందని, మహిళలు క్షమించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ జమీల్, ఎంపీడీవో కొండన్న తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

పోలీసులకు వ్యాసరచన పోటీలు

నారాయణపేట, అక్టోబర్ 25 : అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను అదనపు ఎస్పీ రియాజ్ ప్రారంభించి అనంతరం మాట్లాడారు. కానిస్టేబుల్ నుంచి ఏఎస్సై స్థాయి వరకు ఉన్న అధికారులకు సమాజంలో పోలీస్ ప్రతిష్ట మెరుగుపడడంలో పోలీసుల పాత్ర అనే అంశంపై, ఎస్సై నుంచి ఆ పై స్థాయి అధికారులకు ధృడ మైన శరీరంలో ధృడ మైన మనసు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో ప్రతిభ చాటిన వారి పేర్లను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో పాల్గొన్న పోలీసులు

వ్యక్తిపై దాడి: పలువురిపై కేసునమోదు

నారాయణపేట రూరల్, అక్టోబర్ 25 : మండలంలోని బొమ్మన్‌పాడ్‌కు చెందిన కన్కప్పపై పలువురు దాడిచేసిన ఘటనలో శుక్రవారం కేసు నమోదైంది. ఎస్సై రాముడు కథనం మేరకు.. గ్రామానికి చెందిన కన్కప్పపై వారి పొలం విషయమై ఆంజనేయులు, కనకప్ప, మణెమ్మలు తనపై రాయితో కొట్టడమే కాకుండా తనను చంపేందుకు యత్నించారని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై కన్కప్ప ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

హామీలను వెంటనే నెరవేర్చాలి

నారాయణపేట రూరల్, అక్టోబర్ 25 : ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటేశ్, నాయకులు కుర్మయ్య, అంజి, దత్తు, కేశవులు తదితరులు శుక్రవారం డిమాండ్ చేశారు. మద్దూర్ మండలంలో శనివారం సీఎం పర్యటిస్తున్నారని, ప్రజలకు మద్దూర్ వేదికగా రూ.2లక్షల రైతు రుణమాఫీ, రూ.15వేలు రైతు భరోసా, రైతులకు ధాన్యం కొనుగోలుపై రూ.500 బోనస్, మహిళలకు నెలకు రూ.2,500, ఆడపిల్ల పెళ్లికు రూ.లక్షతో పాటు తులంబంగారం, రూ.2వేలు ఉన్న పింఛన్‌ను రూ.4వేలకు పెంపు తదితర హామీలన్నీ ఇచ్చి వాటిని అమలుచేయడంలో విఫలమయ్యారన్నారు. వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

ప్రయోగాలతో పాఠ్యాంశాలు బోధించాలి

● ఏఎంవో దుంకుడు శ్రీనివాస్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 25: ప్రయోగాలతో సైన్స్ పాఠ్యాంశాలను బోధిస్తే విద్యార్థులకు చక్కగా అర్థమవుతాయని అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంధీరోడ్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యా శాఖ, పిల్లలమర్రి సైన్స్ ఫోరం సంయుక్తంగా ఫిజికల్, బయో సైన్స్ టీచర్లు మొత్తం 88మంది సైన్స్ టీచర్లకు 5రోజులపాటు సైన్స్ అకాడమీతో నిర్వహించిన వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులు ఈ శిక్షణలో వివరించిన అంశాలను అందిపుచ్చుకొని మరింత సమర్థవంతంగా బోధించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్‌వో శ్రీనివాస్, జిల్లా సైన్స్ అకాడమీ, పిల్లలమర్రి జిల్లా సైన్స్ ఫోరం నాయకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మానిటరింగ్ అధికారి శ్రీనివాస్

వ్యక్తిపై కేసు నమోదు

మూసాపేట(అడ్డకుల), అక్టోబర్ 25: దాడి చేసిన వ్యక్తిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని కన్మనూరుకు చెందిన మన్య పుల్లెడ్డి తన ఇంటి వద్ద గురువారం రాత్రి ఉండగా.. అటువైపు వచ్చిన తాజ్‌ను రాత్రి సమయంలో ఇక్కడికి ఎందుకొచ్చావని ప్రశ్నించినట్లు తెలిపారు. అందుకు తాజ్ బూతులు తిడుతూ కర్రతో మన్యపు రెడ్డిపై దాడి చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'పోలీసులు అడ్డుకోవడం సరికాదు'

మరికల్, అక్టోబర్ 25 : ఇథనాల్ కంపెనీ నుంచి వచ్చే వ్యర్థాలు, పర్యావరణ నష్టం, కాలుష్యం గురించి తెలుసుకోవడానికి వచ్చిన గుండ్లపల్లి ప్రజలను మరికల్ పోలీసులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని చిత్తనూల్ ఇథనాల్ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు రాఘవాచారి, చంద్రశేఖర్, ఖలీల్, చక్రవర్తిలు ప్రశ్నించారు. శుక్రవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలన అంటే ప్రజలను గ్రామాల్లో తిరగకుండా అడ్డుకోవడమేనా అని ప్రశ్నించారు. పరిశ్రమ నష్టాల గురించి తెలుసుకోనే స్వేచ్ఛ ప్రజలకు లేదా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇథనాల్ కంపెనీ రద్దుకై చేసిన పోరాటంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి రాగానే ఇథనాల్ కంపెనీ గురించి ఎందుకు మాట్లాడడం లేదన్నారు. రెండు బస్సుల్లో వచ్చిన అక్కడి ప్రజలను పోలీసులు చిత్తనూర్ గ్రామంలోకి రాకుండా అడ్డుకోవడం తగదన్నారు. దేవరకద్ర, మక్తల్ ఎమ్మెల్యేలు ఇథనాల్ కంపెనీ గురించి ఎందుకు మాట్లాడడం లేదని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలు మద్దతు అవసరం లేదా అని అన్నారు.

ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలి

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 25: రైతులు చేస్తున్న ధర్నాను ప్రభుత్వం పట్టించుకోకుండా చిత్తనూల్, ఎక్లాస్‌పూర్, జిన్నారం మధ్య ఇంథనాల్ కంపెనీ కొనసాగించడం ఎంతవరకు సమంజసమని పాలమూరు అధ్యయన వేదిక శుక్రవారం ప్రకటనలో ప్రశ్నించారు. గతంలో వ్యతిరేకించి ఇప్పుడు కొనసాగించడం ఇప్పుడు కొనసాగిస్తారా అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్రలో చిత్తనూర్, ఎక్లాస్‌పూర్, జిన్నారం ప్రజలు కలిసి కంపెనీ రద్దు చేయాలని, దాని వల్ల కాలుష్యం ఏర్పడి పంటపొలాలు దెబ్బతింటాయని ఆనాడు రైతులు వేడుకుంటే తప్పకుండా కంపెనీని రద్దు చేస్తామని చెప్పిన రాహుల్‌గాంధీ నేడు సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి మరిచిపోయాడా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైన ఇథనాల్ కంపెనీని రద్దు చేసి రైతులను కాపాడాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి డిమాండ్ చేశారు.

మానవత్వం చాటుకున్న మిత్రులు

మాగనూరు, అక్టోబర్ 25: అకాలమరణం చెందిన స్నేహితుడి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. మండల కేంద్రంలోని బులిమేని రమేశ్(34) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. వృత్తిరీత్యా కార్ డ్రైవర్. రమేశ్ భార్య, నలుగురు ఆడ పిల్లలు ఉన్నారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే ఉండడంతో చిన్ననాటి తోటిమిత్రులు కలిసి రూ.50వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో సాయం అందించిన చిన్ననాటి స్నేహితులను బంధువులు, గ్రామస్తులు అభినందించారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Sarjakhanpet గ్రామానికి చెందిన Mone Balaswamy S/o Mone Lingamaiah, aged 36 years, Occ: Pvt. Employee, R/o H.No. 2-32, Sarjakhanpet village, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 గారికి ఇచ్చిన ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-2 వారు పెడుగ్జ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of house of No. 1-110, an extent of 152.61 sq.yards (127.51 sq.mts), Dhaba roof plinth area 739 sft, situated within the limits of Sarjakhanpet village, Kosgi Mandal, Narayanpet Dist., **Bounded by: East:** Road, **West:** House of Mone Narsappa **North:** House of Mone Narsappa **South:** House of Mone Sayappa.
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Y. Srinivas Goud S/o Y. Venkataiah Goud, age 35 years, Occ: Business, R/o H.No. 1- 8-215, BC Colony. Narayanpet town & Dist. **Applicant/ Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential Open Plot bearing No.211, admeasuring 133.33 Sq. Yrds., within the land in Sy.No.483, 484 situated at Pallabuzurgu village sivar Narayanpet mandal, Narayanpet Dist., which is bounded as under, **East:** 30 Ft road, **West:** Open Place, **North:** Plot No.212, **South:** Plot No.210.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Shivolla Krishna Reddy S/e Shivolla Hanmi Reddy, age 45 years, Occ: Business, R/o H. No. Nidjintha village, Maddur mandal, Narayanpet Dist. **Applicant/ Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌ల